**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం**

**వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం**

**వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.**

# బులెటిన్ నెం. XXXIII/88/2022

**రాష్ట్ర రైతాంగానికి**

**వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు**

**తేది: 08.11.2022 (మంగళవారం) నుండి 12.11.2022 (శనివారం) వరకు**

**గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)**

**భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.**

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో **అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసాయి.** పగటి ఉష్ణోగ్రతలు 29-34 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 13-23 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణం:**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు **ఐదు** రోజులలో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉండవచ్చును. పగటి ఉష్ణోగ్రతలు 31-35 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 14-21 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- నీటి వసతి గల ప్రాంతాలలో యాసంగిలో శనగ, వేరుశనగ, జొన్న, ప్రొద్దుతిరుగుడు, ఆవాలు మరియు కుసుమ పంటలను విత్తుకోవాలి.

**వరి**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వరిలో మానిపండు, పొట్ట కుళ్ళు మరియు గింజ నల్ల మచ్చ తెగులు, మెడవిరుపు తెగులు మరియు కాండంతొలిచే పురుగు గమనించడమైనది. నివారణకు

  **మానిపండు మరియు గింజ నల్ల మచ్చ తెగులు**

  - ట్రైఫ్లాక్సీస్ట్రోబిన్ 25% + టేబుకోనజోల్ 50% (75 డబ్ల్యుజి) 160 గ్రా. ఎకరానికి లేదా ప్రోపికోనజోల్ 200 మి. లీ. ఎకరానికి లేదా పికాక్సీస్ట్రోబిన్ 7% + ప్రోపికోనజోల్ 12% ఎస్ సి 400 మి.లీ. ఎకరానికి పిచికారి చేయాలి.

**ప్రత్తి**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో ప్రత్తిలో గులాబి రంగు పురుగు గమనించడమైనది. నివారణకు 1.5 గ్రా. థయోడికార్బ్ లేదా 2.0 మి.లీ. క్వినాల్ ఫాస్ లేదా 2.0 మి.లీ. ప్రోఫెనోఫాస్ లేదా 0.3 గ్రా. ఫ్లూబెండమైడ్ లేదా 0.5 గ్రా. ఇమమేక్టిన్ బెంజోయేట్ లేదా 1.0 డెల్టామేత్రిన్ లేదా 1.0 మి.లీ. సైపర్ మేత్రిన్ లేదా 2.5 మి.లీ. క్లోరోపైరిఫాస్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రనిలిప్రోల్ మందును మొదటి దఫాగా లేదా 2.0 మి.లీ. సైపర్ మేత్రిన్ + ఎసిటామిప్రిడ్ లేదా 1.0 మి.లీ. సైపర్ మేత్రిన్ + ఇండాక్సాకార్బ్ లేదా 2.5 మి.లీ. సైపర్ మేత్రిన్ + క్వినాల్ ఫాస్ లేదా 2.0 మి.లీ. సైపర్ మేత్రిన్ + క్లోరోపైరిఫాస్ లేదా 2.5 మి.లీ. సైపర్ మేత్రిన్ + ప్రోఫెనోఫాస్ లేదా 0.5 మి.లీ. థయోమిథక్సిమ్ + లాంబ్డాసైహలోత్రిన్ లేదా 1.4 గ్రా. ఇమమేక్టిన్ బెంజోయేట్ + ప్రోఫెనోఫాస్ లేదా 1.0 గ్రా. ఇండాక్సాకార్బ్ + ఎసిటామిప్రిడ్ మందును రెండవ దఫాగా పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో ప్రత్తిలో కాయ కుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు, 1 మి.లీ. క్రెసోక్సిమ్ మిథైల్ లేదా 1.0 మి.లీ. ప్రోపికొనజోల్ లేదా 2.0 గ్రా. ప్రోపినెబ్ లేదా 2 గ్రా. పైరక్లోస్ట్రోబిన్ లేదా 0.6 మి.లీ. పైరక్లోస్ట్రోబిన్ + ఫ్లూక్సాపైరక్సాడ్ లేదా 1.0 మి.లీ. అజాక్సి స్ట్రోబిన్ + డైఫెన్ కొనజోల్ లేదా 2.0 గ్రా. పైరక్లోస్ట్రోబిన్ + మేథిరామ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. అంతర్గత కాయకుళ్ళు నివారణకు 3.0 గ్రా. కాపర్ ఆక్సిక్లోరైడ్ మందును 10 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

కంది

- కందిలో మారుక మచ్చల పురుగు గమనించడమైనది.  నివారణకు, 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా 0.75 మి.లీ. నోవోల్యూరాన్ తో పాటు 1.0 మి.లీ. డైక్లోరోవాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- కందిలో శనగపచ్చ పురుగు నివారణకు, ఈ క్రింది సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలి.
  - శనగ పచ్చ పురుగు లార్వాలను తినుటకు అనుగుణంగా ఎకరాకు 10-15 పక్షి స్థావరాలను ఏర్పరచాలి.
  - శనగ పచ్చ పురుగుల ఉనికిని గమనించుటకు ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను అమర్చాలి.
  - పురుగు గ్రుడ్లు, తొలిదశ లార్వాల నివారణకు, 5 శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి.

**వేరుశనగ**

- వేరుశనగలో మొదలు కుళ్ళు తెగులు నివారణకు 1 గ్రా. టేబ్యుకొనజోల్ మందును కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేసుకోవాలి.

కూరగాయలు

- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కూరగాయల పంటలలో ఆకుమచ్చ తెగులు సోకుటకు అనుకూలము.  తెగులు నివారణకు 1 గ్రా. కార్బెండజిమ్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ మందును లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

పశుపోషణ

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో కొక్కెర తెగులు సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
  - గొర్రెలలో చిటుకు మరియు PPR
  - ఆవులు మరియు గేదెలలో గొంతువాపు వ్యాధి సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
  - గొర్రెలలో నట్టల నివారణకు డీవార్మింగ్ చేయవలెను.

సీనియర్ శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన: సీనియర్ శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం, వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్ ఫోన్. నెం. 9989625231